


# సూర్యుడు వెంతినబాలాలు

**బలివాడ కాంతారావు**

ఇద్దరూ కోణార్క చేరేసరికి సూర్యుడు అప్పటికే క్రుంగిపోయాడు. ఆ సూర్య దేవాలయాన్ని వెంటనే చూద్దామని భర్తకు ఉబలాటంగా ఉంటే భార్య యేటువంటి ఆసక్తీ చూపించలేదు పాపం ఆవిడ నుకు మారి-ఎంత దూరం ప్రయాణం చేయటం వలన అలసిపోయిందంటే అదీ కాదు. అతనికంటె ఆమె ఎంతో ఆరోగ్యవంత మైనదని చూడగానే చెప్పేవచ్చు. కాంక్ష లన్నీ కూడగట్టుకున్న చేరదేసి కళ్ళమీద నెమిలి పంఛాలా ఆ బరువైన కంట రెప్పలు అస్పష్టం అంటుకున్నయింటి కోడలైనా ఒంటమీద సగల అవసరం లేదన్నటు అవయవాలన్నీ తీరిదిద్దినట్లు న్నాయ్ పూయగానే రెక్కలు రాలడానికి సిద్ధమౌతున్న గులాబిలాగేను సూరుడెటు తిరిగితే అటు ముఖం త్రిప్పే సూర్యకాంతం పువ్వులావుంది.

అక్కడే టూరిస్టు హోటలో దిగారు స్నానాలూ భోజనాలూ నిర్మానం గానే సాగిపోయాయి. అతిగాడు ఉద్యోగ రీత్యా కాలేజీలో లెక్చర్లివ్వడానికి అలవాటు పడినవాడు. ఆ అలవాటు ఈ పెళ్ళయిన యేడాదిలో పెళ్ళాం యెదుట మూగవాడు ఆరు గాయలుగా వృద్ధిపొందింది అతనికి పాతంటే యిష్టం కొత్తదనాన్ని పాత ద్వారా చూపటం అలవాటు అందుకే మసు

# సుభాషితాలు

మోసం అనేది పాలీ చాలని దుప్పటి లాంటిది. ముఖం కప్పుకుంటామంటే కాళ్లు కనబడతాయి. —స్కాట్

* * *

రోషము అనేది మనపై మనమే విధించు కొనే ఒక రకమైన పన్ను. —సెనేకా

* * *

ఇప్పుడు పరమ సత్యాలైన మాటలు చెప్పేలు కొన్ని శతాబ్దాల తరువాత సంఘ వ్యతిరేకమవుతాయి. —పై. యు

* * *

శిల్పి ఒకానొక కటుకథగో పసిపిల్లవాడి వంటివాడు. అతని ప్రతి కష్టిటి విందువు ముత్యమే కాక, పాపం ప్రపంచం అతని సవతి తల్లి. ఇంకా ఎన్నో ముత్యాలు రాల్చమని మాటిమాటికి బాపగొడుతూ ఉంటుంది. —హైన్

* * *

చెడు మాట్లాడేది నాలుక కాని దెబ్బలు తినేది దేహం. లోకంలో అప్పుడెప్పుడూ ఒకరు చేసిన తప్పుకు మరొకరు ఫలితాన్ని అనుభవించవలసి వస్తుంది.

—హీను.

అహంకారము-ఆడంబరము-అల్పత్వము-కష్టప్రియత్వము-ఇది స్త్రీ నిజ స్వరూపము. —టాల్‌స్టాయ్

* * *

స్త్రీల శ్రమను తగ్గించే సాధనాలు ఎన్ని వచ్చినా అవి మాటవిని భర్తనువెన్నటికీ మించ లేవు —రీడర్స్ డైజెస్ట్

* * *

కన్నెపాటు చిరునవ్వు ప్రపంచ చరిత్ర కన్నా విలువైనది వేదాంతం విజ్ఞానం. నీతి నియమములు, ప్రపంచ రాజ్యాలు ఏవీ ఆ చిరునవ్వుకు సరిరావు దాని విలువ అమూల్యము. —డాక్టర్ ఫాంట్.

* * *

ఆదర్శ మానవుడు ఇంకా ఆవిర్భవించలేదు. అతని సముద్భవం కోసం పడుతున్న ప్రసవ వేదనే మానవ చరిత్ర.

—రవీంద్ర కవీంద్రులు.

—సేకరణ: భట్టువ సత్యనారాయణ, రేపల్లె.

పులవేపు వెనుక నిలోని చూస్తాడు. అలాగే ఎదైనా యెవరిగా ముఖాముఖి తెలుసుకునే అలవాటులేదు వెనుకించి గుసగుస లాడుకుని గొణుక్కొని గింజుకుని బాధపడుంటాడు.

మాఘమాసం. శుక్ల పక్షపు షష్ఠి చంద్రుడు పడమటి ఆకాశంలో యింకా వుండటం చేత ఆకాశం నిజరూపం బయట పడలేదు. చందమామ క్రుంగేసరికి ఆమె నిద్రపోయింది. ఆకాశం నిండుగా చుక్కలు అతను కిటికీ దగ్గర కూర్చు న్నాడు. చల్లగా హాయినిచ్చే గాలి వీస్తుంటె తన కంటికి చుక్కలు ఉయ్యాల లూగు తున్నట్టు కనిపిస్తున్నాయ్ ఈ హా దకరమైన వాతావరణంలో ఆమె-పెళ్ళికాకముందు ఆమెను ఒకసీతగా వూహించుకున్న తన యిల్లాలు. లేచివేసే వుంటే రామాయణం గురించి మళ్ళీ లెక్చ రిచ్చేవాడు. "ఒక ఆదర్శమైన తండ్రి, ఆదర్శమైనకొడుకు. తమ్ముడు, ముఖ్యంగా ఆదర్శమైన భార్య-సీతపాత్రే లేకపోతే గ్రీకులు, హూణులు, తురకలు, తెల్ల వారలు యింతమంది దాడికి గురైన మన నాగరికత యేమయ్యేది? మాటల లోనూ, చేతలలోనూ, ఊహల్లోనూ ఓవ రకు కలలలోనూ శ్రీ రామచంద్రుడిని తప్పించి యింకెవ్వరినీ యెరుగని పరమ సాధ్వి సీత .... ఇలా అనుకుని పెళ్ళాం వేపు వికారంగా ఒకసారి చూసి—


"ఇదిగో నా ఊహలలోని సీత! ఈమె సీతయెలాగౌతుంది మన్నుగా రెండుచేతులతో దోచిన వీళ్ళనాన్న జనక మహారాజు కాలే డుగా. దోచిన డబ్బు కూతురికి కాన్వెంటు లోనికి పంపించింది, అక్కడ డిసిప్లిన్ వస్తుందనుకున్నాడు. ఆ యింగ్లీషులోని చెడ్డపదాలు. సంకరపదాలు అబ్బిపోయాయి పెళ్ళయాక పడక గదిలో సీత కథచెప్తుంటే వినేబదులు నిద్రపోతోంది. లపి వంతానికి పదిసార్లు అదే కథ చెప్పాను. నా కెందుకీ లెక్చర్లు కాలేజీలో యివ్వండంది. తొలి రోజునే యింత ముసినలు చేసింది. నేను అవమానాలు యెరగడం, వాటినిమ్రింగడం ఈవిడ వచ్చాకే...."


అతను ఆవేశంతో అక్కడనించి లేచి పోయాడు. గదిలోనే యిటూ అటూ పచార్లు చేసి పరుపు దగ్గరకు వెళ్ళి పెళ్ళాం ముఖం వేపు తొంగిచూశాడు. నిశ్చింతగా పడుకుంది.

"పడుకుందూ! మొగుడేమైతే దీనికేం కావాలి? వాళ్ళ డాడీ వున్నాడుగా. అంత మోటు మనిషికి యింత అందమైన కూతు రెలా పుట్టిందో? దీని పర్వాన్నా? యిమ్మని అడిగాను. పద-బాగా చీకటి పడకముందే 'బాక్ ఎగోడా'ని ఒకసారి చూసి వద్దామన్నాను అంతే నేను రాసని ముఖం త్రిప్పేసింది. దేముడంటే భక్తి.. అంటూ యెడిసేది. దీనికి మమ్మీ డాడీలే మహాలక్ష్మి మహావిష్ణువులు. ఈ మహా విష్ణువు రోజుకో అవతారం యెత్తుతాడు గాని. మహాలక్ష్మి అవతారం యెత్తడానికి ఒప్పుకోదు. ఈ గర్భగుడిలో మూర్తిలేదని దీనికి తెలిస్తే....

ఇంత అనుకుని కోపంగా కిటికీ దగరకు వచ్చేశాడు. రెండు మైళ్ళలో నున్న సముద్ర తీరం హోరుతో ప్రక్కనే వున్నట్టు భ్రమ పుట్టిస్తోంది. తనలో ఆలోచనలు కెరటా లుగా వస్తున్నాయ్. ఆమెకు వినిపించాలని దగ్గి ప్రక్కనే కూర్చొని గొణుక్కుంటు న్నాడు.

మా అక్క దానిని చూసైనా యిది బుద్ధి తెచ్చుకుంటె యెంత బావుణ్ను. నలుగురు పిల్లల తల్లి మా అక్క. అతను పోయినా పిల్లలను యెలా పోషిసానన్న చింతలేదు. ఐనా అతను పోయిన రోజున ఆ చితిపై





శిల్ప సౌందర్యం: [హంపి విఠలాలయం]

ఫోటో:

పరుగెత్తింది. పూజ గదిలో దేవుళ్ళ పటాలన్నీ తీసేసి భర్త తెలవర్ణ చిత్రాన్ని పెట్టి నిత్యం పూజిస్తోంది. అసలు భార్య అంటే..."

"ఆ సోదీ లెక్చరు యెవరు వింటారు" అన్నట్టు గప్పున భార్య ప్రక్కకి తిప్పింది. లెక్చరు విని వళ్ళంతా మండిపోయింది. గబగబలేచి తలుపు తీశాడు. చల్లని గాలి చెంప పెట్టు పెట్టింది. దోమలు మూకలు చెవి దగ్గర మ్రోగుతున్నాయ్.


"ఇంత చక్కని గుడి. మూర్తి లేకపోవడంతో పట్టించుకుని యెవరూ రావటములేదు. ఇంత చక్కని పెళ్ళాం. ఈ లెక్చరు లేకపోతే దాని బ్రతుకు ప్రజల కోసం ఆ కళాఖండం ఉప్పొంగించాలని పదహారేళ్ళ పడుచు ముఖం చూడకుండా ఒర్చిన ప్రధమ భార్య - ఆమె త్యాగం వల్ల వెలసిన గొప్ప వంతనాన్ని చూడడానికి ఆత్రుతగా వచ్చే నా యిల్లాలుకు యిదేమీ కాదు ఉత్తి రాయి నన్నూ రాతిని చేస్తే నేను సహించలేను."

చప్పున లోనికి వెళ్ళాడు తలుపు మూసి. ఆమె దగ్గరే కూర్చున్నాడు. ఆమె నిద్దర పోలేదన్న అనుమానం బాధిస్తోంది. తను పడుకోలేదని తెలుసు. కాని ఆ కష్టాన్ని పంచుకుందామన్న ఉబలాటంలేని యిల్లాలు తన అర్ధాంగి యెలా ఔతుంది, ఇలా ఆలోచనలు ఆత్మాభిమానాన్ని క్షణ క్షణానికి పెంచి అవమానాన్ని మనసు నిండుగా సృష్టించింది. అందుకే కళ్ళు నిలిపోయాయి. కళ్ళు నిలిచినా కాలం నిల్చిపోలేదు నిజంగా పెళ్ళాం ఈసారి నిద్రపోతోందనిపించింది.

"మొగుణ్ణి యింత అల్లకల్లోలం చేసి యిది యెలా నిద్రపోగలుగుతోంది? ఒకసారైనా లేచి నేను యెక్కడున్నానని నా వైపు చూసిందా? కనీసం యింకా యెందుకు తెలివేసి వున్నారని నా అడగలేదే దీనికి. నొప్పా, కాలునొప్పా, ఏదైనా నామందిచ్చేదా అమృతాంజనం రాసేదా .... పోని రండి — నాకు భయం వేస్తోంది. నా మీద చెయ్యివేసి నిద్రపోండనైనా అనలేదే. రాత్రి అసలే తినలేదు. మీకు ఆకలిగాని వేస్తోందా? నా బేగ్‌లో కేట్బరి మిల్క్ చాకలెట్ పేకెట్ వుంది — అనండి అనైనా అనలేదే. ఇదేది చెయ్యకపోయినా కనీసం - పోని మీతోపాటు నేనూ జాగరం చేస్తాను. జన్మానికొక శివరాత్రి అనైనా అనలేదే. ఎందుకంటుంది? హాయిగా నిద్రపోతుంటే యెందుకంటుంది? మమ్మీ డాడీ మాటి మాటికి వచ్చి. వాళ్ళకున్న డబ్బూ అభిమానం అంతా కుమ్మరిస్తుంటే నా అభిమానం అవసరం దీనికేం వచ్చింది? ఏదో వంక పెట్టి చీటికీ మాటికీ కన్నవారింటికి యెన్నిసార్లు వెళ్ళిపోలేదు? ఏమన్నా అతి మెతకనగా మీ లెక్చర్లెవరికి కావాలన్నట్లు నిరసనగా చూస్తుంది. నేనంటే దీనికి అసహ్యం. లేకపోతే నా కళ్ళల్లోనికి తనంతట తను చూసి ఒక్కసారి నవ్వింది? తనంతట తనే నా దరికి చేరి ఒక్కసారి ... వాళ్ళ వూళ్లో దీనికెవడో ప్రియుడుండాలి? మంచి పేరున్నవాడైనా డబ్బూ హోదాలేని వాడేమో, అలాంటి వానికి వాటికోసం పాకులాడే మమ్మీ. డాడీ ఒకే కూతుర్నిచ్చి కట్టబెట్టేస్తారా? బలిమేకలా నేను దొరికాను. నేనేం చెయ్యమన్నాను? కలియుగన్న కళాఖండం దగ్గరకు వచ్చిన వెంటనే చూదామన్నాను. "నేనిప్పుడు రాను" అని మోటుగా అనేసింది. ఈ తృణీకారంతో నా కళ్ళు పొడిచేసింది. ఇలాంటి పెళ్ళానికి సరిగ్గా బుద్ధిచెప్పాలి. నేను బ్రతికివుండగా దీనికి బుద్ధిరాదు. ఆ మమ్మీ. డాడీ చెప్పనివ్వరు. ఈ కరకు గుండెకు బలికావాలి. అప్పుడే శాంతి. రెండు మైళ్ళు పరుగెత్తి సముద్రంలో పడి యెందుకు చావడం? పది రూపాయలు గేటువానికి లంచం ఇచ్చి ఆ దేవాలయం యెక్కి ఆనాడు గర్భ గుడిమీద అయస్కాంతాన్ని అమర్చిన ఆ యవ్వనుడు ఆ ప్రధాన శిల్పి కుమారుడు... ఉరికి చచ్చినట్లు నేనూ చచ్చిపోతాను."

ఒక్క లిప్తలో లేచిపోయాడు. జేబులో పది రూపాయల నోటు వేసుకున్నాడు. తలుపు శబ్దం వచ్చేటట్లు తీసి ఒకసారి పరుపు వేపు చూసి "మొండి శిఖమొండి" అనుకున్నాడు. తలుపు లాక్కుని గబగబ దేవాలయం వేపు నడిచాడు. టూరిష్టు హోటలు గేటు దాటి బయటకు రాగానే జనసమూహం ఎంతమందెందరో ఆ రోడ్డుమీదనించి సముద్ర తీరానికి కదలుతున్నారు రోడ్డు దాటి గుడి వేపు వెళ్తుంటే ఆ బ్లాక్ "గోడా" పచ్చని లేత కాంతితో వెలిగిపోతోంది. కొందరు రోడ్డుమీద నిల్చొని చూసి పోతున్నారు. మరి నాలు గడుగులు ముందుకు వేసేసరికి కుడి వేపు ఆ యిసుక తిన్నెపై యిద్దరు ఘర్షణ పడుతున్నారు. తొలి యౌవ్వనంలో వున్న జంటలా లీలగా కనిపిస్తున్నారు. భార్య సముద్ర తీరానికి పోదామంటుంటే. భర్త "ఈ వయసులో దేముడా అని అరుస్తావెందుకు? మనలాంటి వాళ్ళకు మోక్షం- ఈ గుడిమీద చెక్కిన విగ్రహాలు చూస్తేనే వస్తుంది. వస్తావా రావా."

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం:




హస్త ప్రయోగం. అంగము చిన్నదై, అవసర కాలమందు అసంతృప్తి. శీఘ్రస్ఖలనము. నపుంసకత్వము. హెర్నియా. చర్మ వ్యాధులు. పోస్టుద్వారా కూడా [illegible] మూత్ర వ్యాధులు. ఆపరేషన్ లేకుండ. రండి. డా॥ దేవర. ఫోన్:551. మార్వాడి గుడివద్ద. తెనాలి. బ్రాంచి 9-ఎ శివాజీ స్ట్రీట్. మద్రాస్-17.

SUVARNA

ఆమె దీనంగా.

"ఈ గుడి యెటు వెళ్ళిపోతుంది? ఇక్కడే వుంటుంది ఎప్పుడైనా చూడొచ్చు. ఈ వేళ రథసప్తమి. ఏడాదికి ఒక్క రోజు. 'చంద్రభాగ'లో స్నానం చేసి యీ రోజు ఆ సముద్రపు వొడ్డున నిల్చుని చూస్తే సముద్రం నించి లేచిన సూర్యుడు- లేస్తూ ఒక్క గెంతు గెంతుతాడట! ఈ ప్రపంచంలో యింకే రోజూ యింకే ప్రదేశం నించి చూసినా అలా గెంతినట్లు కనబడడట. ఆ క్షణం మళ్ళీ యేడాదికి గానీ రాదు. అంత గొప్ప వింతను చూడనివ్వరా?"

ఆ భర్త మాటాడ లేదు మదపుటేనుగులా ముందుకొచ్చి ఆమె కదలకుండా అడ్డుకున్నాడు. వాళ్ళటు వేపు రాలేదు. లెక్చరరు




కాళ్లు గజ గజలాడాయ్. ఆమెనేదో చేసేస్తున్నాడు. ఆ పీకపిసికేడు కదా! ఆమె కేకలు వేసినా పరుగెత్తి ఆమెను రక్షించవచ్చు. ఆమె అలాంటిదేమీ చెయ్యలేదు. నిదానించి చూస్తే యిద్దరూ కదిలి ఒక వేపు పట్టు చాటుకి వెళ్ళారు. రాతి బొమ్మల్లా నిల్చున్నారు. కాస్త దగ్గరకు వెళ్తే ఒకరి ముఖాల్లోకి ఒకరు చూసుకుంటూ నిలుచున్నారు. అతని రాక పసిగట్టారేమో, ఒకరినొకరు చిటపటా లేసుకుని కిలకిలా నవ్వుతూ గుడివేపు వెళ్తున్నారు.

లెక్చరరు ఓ క్షణం నిర్విణ్ణుడై నిల్చున్నాడు గొంతుక మూగబోయింది. తలెత్తి గుడివేపు చూశాడు. ఒక అపూర్వమైన స్వాప్నిక జగతులో విహరిస్తున్నట్టుంది. ఎదరగా కదలుతున్న జంట. అలా కదలుతూనే ఆ శిల్పాల వేపు వెళ్ళిపోయారు. తన శరీరం ఆ మిధున మూర్తిలా గట్టి పడినా లోనస్పందన ఈ గుడిపైనున్న మూర్తులు

ఉత్తి రాళ్ళ విగ్రహాలు కావు. వీటిలోనూ హృదయ స్పందన వుండి తీరాలి. అందుకే అంత దూరంలో వుండగానే తన హృదయాన్ని స్పందింపజేస్తున్నాయ్.

గిర్రున వెనకకు తిరిగాడు. బలంగా పాదాలు పడుతున్నయ్. భార్య భానుమతిని లేపాడు. నిద్రనించి లేస్తూ లేపారా? "తెల్లారిందా?" అంటే "లే" అంటూ చెయ్యి పట్టుకుని, నడుం పట్టుకుని లేవనెత్తాడు.

"వేగిరం తయారు కావాలి. గుడి చూడాలి"

"అప్పుడే తొందరేం వచ్చింది?"

"తొందరా?" అంటూ అమాంతంగా ఆమెను లేవనెత్తాడు. ఆమె చెయ్యి పట్టుకుని బయటకు లాగుతూ తీసుకపోయాడు.

చూడడానికి ఏ పది రూపాయల నోటు లంచం యివ్వడానికుందో ఆ నోటునే గేటు కాపలావాడి ముఖాన పారేసి లోపలకెళ్ళాడు. నడుస్తూ.

"అలవాటు అంత వేగిరం పోదు. ఇరవై నాలుగు చక్రాలతో ఏడు గుర్రాలు లాగుతున్నట్లు సూర్యరథంలా కట్టిన గుడియిది. గంగవంశపురాజు ఒకటవ నరసింహుడు పదమూడో శతాబ్దంలో కట్టించాడు."

భానుమతి వినిపించుకోనట్టే ముందుకు కదిలిపోయింది. ఆమె భుజం మీద చేతిని వేస్తే ఆమె తోసేలేదు. మెట్లెక్కి ముఖద్వారం యెదుట నిల్చుని చూస్తుంటే తన వక్షాన్నే రంగస్థలం చేసుకుని యెందరో దేవకన్యలు లయబద్ధంగా నాట్యం చేస్తున్నారు. రకరకాల వాద్య పరికరాలను వాడుతున్నారు. ఒకచోట శాంతించిన సూర్య విగ్రహం ఇంకో చోట నిప్పులను కురిగే

యెండను కాస్తున్నట్టు భీకరంగా వున్నాడు. వేరొ చోట అశ్వారూఢుడైన సూర్యుడు గెంతుతూ పోతున్నట్లున్నాడు. ఈ మూడు మూర్తులు మూడు దిక్కులో వుంటే ఆ మధ్యలో నిలువెత్తు మిధున విగ్రహాలు. ఈ జంటలన్నీ విగ్రహాలు కావు. ప్రాణం పోసుకున్న అపురూపమైన జంటలై వుద్వేగంతో ముందుకెత్తు సాగాయ్. దొంగసాధువు కూడా మతం వదలుకున్నాడు. లెక్చరరు భానుమతిని దగ్గరగా తీసుకుంటున్నాడు. ఇంకా మీదకు చూస్తుంటే మేళతాళ వాయిద్యాలు వినిపిస్తున్నాయ్. అప్సరసలు అక్కడ ఆడుతూ ఆహ్వానిస్తున్నారు. ఇది దాటి పోవద్దని రాసివున్నా. కాలు జారగలదు జాగ్రత్త అని కాపలావాడు అరుస్తున్నా - యిద్దరూ జోళ్ళు అక్కడే వదిలేసి ఆ చిన్న మెట్ల పైనించి మెల్లగా పైపైకి.... యింకా పైకి వెళ్ళారు.

అప్పుడే ఉషోదయమైపోయింది. అక్కడనించి "చంద్రభాగ"లో స్నానం చేసి సముద్ర తీరంలో మూగిన ప్రజానీకం కనిపిస్తున్నారు. ఎన్నాళ్ళకు - ఇన్నాళ్ళకు - భానుమతి ముఖంలో ఆ ఉషస్సు లాంటి కాంతిని తొలిసారి చూశాడు. పలుకులు లేవు. కూనిరాగాలు లేవు. ఆరాధన మీద లెక్చరరు అంతకన్న లేవు. అంత యెత్తులో నుండగా అంతా విశాలంగా కనిపిస్తోంది. జీవితమే విశాలమైనదిగా తోచింది. తన చుట్టూ దిగువా వేల కొలది విగ్రహాలు - చిన్నా పెద్దా - జీవితగతిని ప్రతిబింబించేవి- జీవితాన్ని నాట్యం చెయ్యించేవి - గానం చేస్తున్నాయి. ప్రేమిస్తున్నాయ్. అనుభవిస్తున్నాయ్. అవతారాలెత్తి ప్రేమంటే తొలి పాఠాలు వివిధ భంగిమలతో నేర్పిస్తున్నాయ్. ఒకటేమిటి? ఎన్నెన్ని మూర్తులు ఎన్నెన్ని కదలికలు.... అన్నీ సజీవంగా కదలుతున్న ఈ సామ్రాజ్యానికి తను రాజుగా ఒక ప్రధానమూర్తిగా వెలుగుతుంటే తన భానుమతి ఒక రాణిగా- ఒక దేవేరిగా వుంటే- ఆ మధుర క్షణాల్లో- తూరుపు ఆకాశం యెర్రబడుతున్న ఆ నిముషాల్లో ఒకరి బంధాలలో నొకరు చిక్కుకుని వున్నవాళ్ళు చిన్న వెలుగు- ఎర్రని కాంతి ఆమె చెక్కిళ్ళపై పడగానే తూరుపు వేపు అతను తిరిగాడు. ఆమె అటే చూసింది.

సముద్ర గర్భంనించి అప్పుడే లేస్తున్న సూర్యుడు ఒక్క గెంతు గెంతి పైకి లేచినట్లు కనిపించాడు.

ఆ క్షణంనించి లెక్చరరు సీతారామారావు భార్య భానుమతికి లెక్చరివ్వడం ఆపేసి కాస్త గెంతడం నేర్చుకున్నాడు. ★